క్లుప్తంగా

నైపుణ్యాభివృద్ధి దిశగా ఉన్నత విద్య కొనసాగాలి



మాట్లాడుతున్న కృష్ణభాస్కర్

భీమవరం: నైపుణ్యాభివృద్ధి దిశగా ఉన్నత విద్య కొనసాగినప్పుడే వికసిత్ భారత్ సాధ్యమవుతుందని జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ సంస్థ జాతీయ శిక్షకుడు జేఎఫ్‌పీ కృష్ణభాస్కర్ అన్నారు. భీమవరం ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన ఇంటర్న్‌షిప్ వర్క్‌షాప్, నైపుణ్య శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. డిగ్రీ విద్యార్థులు నాయకత్వ లక్షణాలతో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, దీనికి నూతన జాతీయ విద్యావిధానం దోహదం చేస్తోందన్నారు. కార్యక్రమంలో కావలి మౌని, పి.మధు, కళాశాల ప్రిన్సిపాల్ వీకేజే ప్రసూన, ఎస్‌కే ట్రావెల్స్ అధినేత పి.కృష్ణంరాజు, జి.ఉమామహేశ్వరి, పి.అరవిందస్వామి, కాకుమాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



కంటి పరీక్షలు చేయించుకుంటున్న జడ్జి శ్రీసత్యాదేవి

భీమవరం: భీమవరం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన శనివారం కోర్టు సముదాయం వద్ద మ్యాక్సీ విజన్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచితం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జడ్జిలు, లాయర్స్, కోర్టు సిబ్బంది, న్యాయవాద గుమస్తాలకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో భీమవరం 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి.శ్రీసత్యాదేవి, సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి బి.అప్పలస్వామి, 2వ అదనపు జూనియర్ డివిజన్ సివిల్ జడ్జి ధనరాజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మొగళ్ళ వెంకట రమణారావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామరాజు, అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ హత్యకు నిరసనగా ధర్నా



భీమవరంలో ధర్నా చేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

భీమవరం: విజయనగరం జిల్లా బంటుమిల్లి తహసీల్దార్ రమణయ్య హత్యను నిరసిస్తూ శనివారం భీమవరం తహసీల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ ఉద్యోగులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి, భీమవరం డిప్యూటీ తహసీల్దార్ గ్రంధి పవన్ కుమార్ మాట్లాడుతూ రమణయ్య హత్యకు కారకులైన దోషులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, ఉద్యోగులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరై మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ ఎన్.ప్రసాద్, ఎన్.మోహర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన



విద్యార్థులు, అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీవో రవీంద్ర

ఉండి: రాజ్యాంగబద్ధంగా లభించిన ఓటు హక్కు అత్యంత విలువైనదని ఎంపీడీవో ఎస్.రవీంద్ర అన్నారు. శనివారం మండలంలోని ఎన్నార్పీ అగ్రహారం ప్రభుత్వ ఐటీఐలో జిల్లా కన్వీనర్ వి.శ్రీనివాసరాజు ఆధ్వర్యాన రెవెన్యూ శాఖ, జన విజ్ఞాన వేదిక సంయుక్తంగా ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఓటు వేయడం మనందరి బాధ్యత అని, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేయాలని అన్నారు. శ్రీనివాసరాజు మాట్లాడుతూ 18 ఏళ్ళ నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేయించుకోవాలని సూచించారు. త్వరలో ఓటు హక్కు అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. సామాజిక వేత్త రంగ సాయి, లెక్చరర్ ధనుంజయ, ప్రచార భేరీ సభ్యురాలు పి.అమూల్య, రెవెన్యూ అధికారులు, విద్యార్థులు, ఐటీఐ అధికారులు పాల్గొన్నారు.

బాలికలను నిర్లక్ష్యం చేయొద్దు

తాడేపల్లిగూడెం రూరల్: బాలికలను నిర్లక్ష్యం చేయవద్దని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్తేరు రాణి అన్నారు. భేటీ బచావో.. భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పెదతాడేపల్లి అంగన్‌వాడీ కేంద్రం 2 ఆధ్వర్యాన ఆడపిల్లలను రక్షించు – ఆడపిల్లలని కాపాడు అనే నినాదంతో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.

'సిద్ధం' సభకు జగనన్న సైన్యం

- భారీగా తరలి వెళ్లిన వైఎస్సార్ సీపీ శ్రేణులు
- ఏలూరు జిల్లా దెందులూరులో భారీ సభ



భీమవరం: భీమవరంలో వైఎస్సార్ సీపీ జెండాను ఊపి బస్సులను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



ఆకివీడు: దెందులూరు 'సిద్ధం' సభకు బయల్దేరిన బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న నగర పంచాయతీ చైర్‌పర్సన్ హైమావతి

భీమవరం: ఏలూరు జిల్లా దెందులూరులో జరిగే 'సిద్ధం' బహిరంగ సభకు భీమవరం నియోజకవర్గం నుంచి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శ్రీనివాస్ ఆధ్వర్యాన వైఎస్సార్ సీపీ శ్రేణులు మేము సైతం అంటూ భారీగా తరలి వెళ్లారు. భీమవరం పట్టణం, భీమవరం, వీరవాసరం మండలాల నుంచి దాదాపుగా 150 బస్సులు, కార్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బయల్దేరారు. వాహనాలను ఎమ్మెల్యే శ్రీనివాస్ వైఎస్సార్ సీపీ జెండాను ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, దీనికి 'సిద్ధం' బహిరంగ సభలే నిదర్శనమన్నారు. ప్రజల కోసం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. రాజకీయాల్లో విశ్వసనీయతకు మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శంగా నిలుస్తారన్నారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు, అభివృద్ధిలోనూ ముందున్న వైఎస్సార్ సీపీ పాలనపై బురదజల్లేందుకు ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలను ప్రజలు విశ్వసించడంలేదని ఎమ్మెల్యే శ్రీనివాస్ స్పష్టం చేశారు. 2014 ఎన్నికల్లో 600 వాగ్దాలతో అందలమెక్కిన చంద్రబాబు నాయుడు ప్రజలను తీవ్రంగా మోసగించారని, మరోసారి మోసం చేసి అధికారం చేజిక్కించుకోవాలని చేసే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

వేలాదిగా తరలి వెళ్లిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

ఉండి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏలూరు జిల్లా దెందులూరు 'సిద్ధం' మహాసభకు మండలం నుంచి వేలాదిగా వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు మేము సైతం అంటూ తరలి వెళ్లారు. శనివారం మండలంలోని 21 సచివాలయాల పరిధిలో 50 బస్సులు, 36 కార్లు, వందలాది ద్విచక్ర వాహనాలపై పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బయల్దేరి వెళ్లారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఆధ్వర్యాన వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ మహంకాళి ముందుండి నడిపించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు స్వచ్ఛందంగా వచ్చిన ప్రజలను ముఖ్యమంత్రి సభకు తరలించారు. ఆంజనేయరాజు, శ్రీహరినారాయణరాజు, కనకదుర్గ మహంకాళి, నాయకులు మాట్లాడుతూ మండలం నుంచి జనసంద్రం తరలి వెళుతుందన్నారు. ఏ నాయకుడికి లేనంత అభిమానం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఉందన్నారు. ఆయన వస్తుంటే చాలు ప్రతి గ్రామం నుంచి జనం పెద్ద ఎత్తున తరలి వస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలాడటం ఖాయమని అన్నారు. సంక్షేమ పథకాలు అందుకున్న వారంతా జగనన్న రుణం తీర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

పాలకోడేరు మండలం నుంచి..

పాలకోడేరు: ఏలూరు జిల్లా దెందులూరులో జరిగే 'సిద్ధం' బహిరంగ సభకు మండలంలోని చిన్న గ్రామాల నుంచి రెండు బస్సులు, పెద్ద గ్రామాల నుంచి మూడేసి బస్సుల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు తరలి వెళ్లారు. అంతేకాక మరికొంత మంది సొంత వాహనాలు, బైక్‌లపై, ఆర్టీసీ బస్సుల్లోనూ బయల్దేరి వెళ్ళారు. రెట్టించిన ఉత్సాహంతో జై జగన్.. జైజై జగన్ అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు. సభకు వెళ్లిన వారిలో ఎంపీపీ భూపతిరాజు చంటి రాజు, జెడ్పీటీసీ పెద్దిశెట్టి లక్ష్మీ తులసి సుబ్రహ్మణ్యం, సర్పంచులు చాంబర్ మండల అధ్యక్ష, కార్యదర్శులు భూపతిరాజు వంశీకృష్ణంరాజు, బొల్లా శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ చేకూరి నరేంద్రరాజు, పెన్మత్స శ్రీనివాసరాజు సీతారామరాజు(సీతయ్య), గుండు నాగేశ్వరరావు, పాలా రాధాకృష్ణ, షేక్ పాపా సాహెబ్, గొట్టుముక్కల గోపాలకృష్ణంరాజు, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, పెన్మత్స వెంకటరాజు, దెందుకూరి వెంకటరాజు, జాలే సునీత, బుడితి నాగరాజు, వేగి రమణ, కేసుబోయిన వెంకటేశ్వరరావు, బొక్కా రాంబాబు సర్పంచులు జంగం సూరిబాబు చింతపల్లి వెంకట నారాయణ కడలి నాగేశ్వరి, ఇంజేటి మరియమ్మ, ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు ఉన్నారు.

ఉత్సాహంగా 'సిద్ధం' సభకు

భీమవరం అర్బన్: భీమవరం మండలంలోని దిరుసుమర్రు, యనమదుర్రు, గొల్లవానితిప్ప, రాయలం, చిన అమిరం, నరసింహపురం, కొత్త పూసలమర్రు, దొంగపిండి, తోకతిప్ప, లోసరి, నాగిడిపాలెం, దెయ్యాలతిప్ప, అనాకోడేరు, కొమరాడ, ఎల్‌వీఎన్ పురం, తాడేరు, బేతపూడి, తుందుర్రు, వెంప తదితర గ్రామాల నుంచి ఏలూరు జిల్లా దెందులూరులో జరిగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'సిద్ధం' సభకు వందలాది మంది వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు, ఎస్సీ, బీసీ, మైనార్టీ మహిళలు పయనమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రతి గ్రామానికి 3 బస్సులు చొప్పున ఏర్పాటు చేయడంతో ఉదయమే బస్సులు గ్రామాలకు చేరుకున్నాయి. గొల్లవానితిప్పలో ఏఎంసీ మాజీ చైర్మన్, పార్టీ మండలాధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు వైఎస్సార్ సీపీ జెండాను ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రజా రంజక పాలన సాగిస్తున్నారని, మళ్లీ ఆయనే సీఎంగా రావాలని 175కు 175 స్థానాలను గెలుపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. సభకు వెళ్లిన వారికి పండ్లు, వాటర్ బాటిళ్లు, అల్పాహారం అందించారు. జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, వైఎస్సార్ సీపీ సేవాదళ్ ఉభయ గోదావరి జిల్లాల కన్వీనర్ చినిమిల్లి వెంకట్రాయుడు, మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, సర్పంచ్‌లు చిల్లే వెంకటేష్, కోళ్ల బాలకృష్ణ, జెల్లా కొండయ్య, తిరుమాని శ్రీను, రామాని శివాజీ వర్మ, నాగిడి నారాయణస్వామి, నామన మహేష్, కేతా నాగబాబు, బూరబత్తుల రామ్మూర్తి, ఆరేటి పెద్దబ్బు, నాయకులు తిరుమల విజయరామ్, రాట్నాల రామకృష్ణ స్వామి, కొట్టి కుటుంబరావు, అల్లూరి కృష్ణంరాజు, కలిదిండి మురళీకృష్ణంరాజు, బొమ్మిడి బాబు రాజేంద్రప్రసాద్, కొప్పర్తి సత్యనారాయణ, జవ్వాది గణేష్, రేవు రాంబాబు, గొట్టుముక్కల పద్మరాజు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలు భారీగా తరలి వెళ్లారు.

'సిద్ధం' సభకు తరలి వెళ్లిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

వీరవాసరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దెందులూరులో నిర్వహిస్తున్న 'సిద్ధం' బహిరంగ సభకు మండలం నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులు శనివారం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు ప్రజలంతా బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో విజయబావుటా ఎగరవయడం ఖాయమన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సభకు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయా కార్యక్రమాల్లో జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్‌కుమార్, పార్టీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, వ్యవసాయ సలహా మండల చైర్మన్ గొలగాని సత్యనారాయణ, గెడ్డం భారతి, గెడ్డం భాస్కరరావు, నాగరాజు వెంకట శ్రీనివాసరాజు, సీహెచ్ సత్యనారాయణ మూర్తి, భోగిరెడ్డి శ్రీను, వీరవల్లి శ్రీనివాసరావు, నూకల కనకారావు, చికిలే మంగతాయారు, కడలి శ్రీరాములు, బొల్లెంపల్లి శ్రీను, కోడే అప్పారావు, పోలిశెట్టి శివన్నారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల గుండెల్లో దడ

ఆకివీడు: 'సిద్ధం' సభతో ప్రతిపక్షాల గుండెలు దడతో కొట్టుకుంటున్నాయని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతిరెడ్డి అన్నారు. ఏలూరు జిల్లా దెందులూరులో జరిగే 'సిద్ధం' సభకు జనం తండోప తండాలుగా తరలి వెళ్లారని చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలకు జనం పూర్తి మద్దతు ఇస్తున్నారన దానికి 'సిద్ధం' సభలే విజయవంతమే నిదర్శనమన్నారు. ఉండి నియోజకవర్గం నుంచి 100 బస్సులు, మరో 100 కార్లలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు. జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, నాయకులు అంబటి రమేష్, నంద్యాల సీతారామయ్య, అన్యెం కృష్ణ, చిక్కాల చిన్నా, శిరపు శ్రీనివాస్, జోగి నాగరాజు, పడాల కిషోర్‌రెడ్డి, నందమూరి ప్రకాశం, అద్దంకి ప్రసాద్, నాతిరెడ్డి అన్నవరం, కత్తుల శ్రీనివాస్, కఠారి రాము, కేశవరావు, ఇందుకూరి నారాయణరాజు, గాలి సామ్రాజ్యం, పల్లెం అరుణ కుమారి, పోలిశెట్టి కనకదుర్గ, పలువురు కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు సభకు తరలి వెళ్లారు.

జగన్‌ను మరోసారి సీఎంను చేసుకుంటాం



కాళ్ల: పెద అమిరంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి 'సిద్ధం' సభకు బయల్దేరుతున్న పీవీఎల్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు

కాళ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ఉండి నియోజకవర్గ ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు స్పష్టం చేశారు. దెందులూరులో జరుగుతున్న 'సిద్ధం' బహిరంగ సభకు కాళ్ల మండలం పెద అమిరంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు భారీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల శంఖారావంలో భాగంగా దెందులూరులో జరుగుతున్న 'సిద్ధం' సభకు ఉండి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. మీ ఇంట్లో మేలు జరిగితేనే ఓటేయమని చెప్పే నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాలు అమలు చేసి ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. నియోజవర్గం నుంచి 100 బస్సులు, కార్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారని స్పష్టం చేశారు. అంతేకాక కాళ్ళ మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆధ్వర్యాన భారీగా జనం ఏలూరు 'సిద్ధం' సభకు తరలి వెళ్లారు.



ఉండి: ఉండి నుంచి 'సిద్ధం' సభకు బయల్దేరిన వైఎస్సార్ సీపీ శ్రేణులు



పాలకోడేరు: వేండ్రలో ఎంపీపీ చంటి రాజు ఆధ్వర్యాన సిద్ధం సభకు తరలి వెళ్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



భీమవరం అర్బన్: గొల్లవానితిప్పలో బస్సులను ప్రారంభిస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు



వీరవాసరం: దెందులూరులో జరిగే 'సిద్ధం' సభకు వీరవాసరం నుంచి బయల్దేరుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

ఆకివీడు ప్రజల ఆదరాభిమానం మరువలేనిది



ఆకివీడు: బదిలీపై వెళ్తున్న తహసీల్దార్ విజయ భారతిని సన్మానిస్తున్న వీఆర్వోలు, కార్యదర్శులు



కాళ్ల: తహసీల్దార్ కృష్ణారావును సత్కరిస్తున్న వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది

ఆకివీడు: ఆకివీడు ప్రజల ఆదరాభిమానం మరువలేనని తహసీల్దార్ విజయ భారతి అన్నారు. కృష్ణా జిల్లా ఘంటశాల మండలానికి బదిలీ అయిన ఆమెకు శనివారం స్థానిక వీఆర్వోలు వీడ్కోలు పలికి సత్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా నుంచి పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు తహసీల్దార్‌గా వచ్చి ఏడు నెలల పాటు ఇక్కడ పనిచేశానన్నారు. గోదావరి జిల్లాల మమకారం ప్రతి చోటా తనకు దక్కిందన్నారు. తాను తణుకులో పుట్టినా రామచంద్రాపురంలో పెరిగి ఉద్యోగం కూడా తూర్పుగోదావరి జిల్లాలోనే ఎక్కువ కాలం చేశానని చెప్పారు. వీఆర్వో ద్వారకా మాట్లాడుతూ తహసీల్దార్ సమకారంతో తాము విధుల్ని సక్రమంగా నిర్వర్తించామని చెప్పారు. కార్యక్రమంలో వీఆర్వోల సంఘ మండల అధ్యక్షుడు బందా హర్చింద్రప్రసాద్, వీఆర్వో జయరాజు, రేషన్ డీలర్ల సంఘ ప్రతినిధి కొట్టు మాణిక్యాలరావు, కార్యదర్శులు ఆనంద్, నారాయణరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్‌గా జె.వెంకటేశ్వరి

ఆకివీడు తహసీల్దార్‌గా జె. వెంకటేశ్వరి నియమితులయ్యారు. తూర్పుగోదావరి జిల్లా ఉప్పలగుప్తం మండలంలో పనిచేస్తున్న ఆమెను ఇక్కడకు బదిలీ చేశారు. సోమవారం ఆమె బాధ్యతలు స్వీకరించనున్నారు.

తహసీల్దార్ కృష్ణారావుకు సన్మానం

కాళ్ల: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్‌కు బదిలీపై వెళ్తున్న కాళ్ల తహసీల్దార్ టీపీ కృష్ణారావును వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది శనివారం సత్కరించి, వీడ్కోలు పలికారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అభినందన సభలో పలువురు వీఆర్వోలు మాట్లాడుతూ కింది స్థాయి సిబ్బందితో సౌమ్యంగా మాట్లాడుతూ తమతో సకాలంలో పని చేయించుకున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మీ కిరణ్, వీఆర్వోలు, సర్వే, సచివాలయ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టుదలతో ముందుకు సాగాలి



క్రీడాకారులను అభినందిస్తున్న పీవీఎల్ నర్సింహరాజు, పాతపాటి శ్రీనివాసరాజు

ఉండి: పట్టుదలతో ముందుకు సాగితే తప్పకుండా లక్ష్యాన్ని చేరుకుంటామని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు(వాసు) అన్నారు. 'ఆడుదాం ఆంధ్ర' జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టు సభ్యులు శనివారం పెద అమిరంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పీవీఎల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. జట్టు సభ్యులను అభినందించిన ఆయన రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి క్రీడాకారులకు పెద్దపీట వేస్తూ నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్ర' ఆటల పోటీలు ఓ మంచి కార్యక్రమమని అన్నారు. ప్రతి ఒక్కరూ పట్టుదలతో మరింత బాగా ఆడి రాష్ట్రస్థాయి విజేతలుగా నిలవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎన్నార్పీ అగ్రహారం సర్పంచ్ సూరవరపు కనకదుర్గ వెంకటాచార్యులు, వార్డు సభ్యుడు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రేపు సర్టిఫికెట్ల పరిశీలన

భీమవరం(ప్రకాశం చౌక్): ఎంఎల్‌హెచ్‌పీ, సీహెచ్‌ఓ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు సోమవారం రాజమండ్రి ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించే సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరు కావాలని ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకులు డాక్టర్ పి.పద్మ శశిధర్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. తుది ఎంపిక జాబితాను జోన్–2 పరిధిలోని అన్ని జిల్లా వెబ్‌సైట్‌లలో పొందుపర్చామని ఆమె పేర్కొన్నారు.

నులి పురుగుల నిర్మూలనను విజయవంతం చేయాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఆర్వో శివన్నారాయణరెడ్డి

భీమవరం(ప్రకాశం చౌక్): ఈనెల 9వ తేదీన జరిగే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణరెడ్డి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని డీఆర్వో చాంబర్‌లో ఆయన సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. ఒకటి నుంచి 19 ఏళ్లలోపు వయస్సు ఉన్న పిల్లలు జిల్లాలో 3,25,385 మందిని గుర్తించామని వీరందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి, ప్రతి ఒక్కరూ వేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ బి.భాను నాయక్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి బి.గణపతి రావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి డి.పుష్పరాణి, డిప్యూటీ డీఎంహెచ్‌వో వాకపల్లి ప్రసాద్, రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ భావన, విద్యాశాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ, ఇంటర్మీడియట్ బోర్డు డీఈఈవో నరసింహమూర్తి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ వీఎస్‌ఆర్‌కే కె.కుమారి, ఐసీడీఎస్ ఏవో సీహెచ్ సుజాత లక్ష్మి, డాక్టర్ పద్మ, డీపీవో పి.సురేష్, 104 డీసీ విలియం చంద్, జిల్లా కో ఆర్డినేటర్ ఎన్‌డీడీ రాజు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అంతర్జాతీయ సదస్సు



అతిథులను సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం: స్థానిక విష్ణు ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న మెటీరియల్స్ ఇన్నోవేషన్ అండ్ సస్టైన్‌బుల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతర్జాతీయ సదస్సు శనివారం ముగిసింది. సదస్సుకు ప్లీనరీ స్పీకర్‌గా హాజరైన మలేషియాలోని యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ ఎడీటీ మొహమ్మద్ మాట్లాడుతూ జియోలాజికల్ ఫ్యాక్టర్స్, రాక్ అక్విఫైర్స్ పనివిధానాన్ని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ మంగం వేణు మాట్లాడుతూ ఐసీఎంఐఎస్ఐ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు, బిల్డర్స్, ఇంజినీర్లు పరిశోధించిన విషయాలను పంచుకోదానికి, ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించే లక్ష్యంతో సహకారాన్ని పెంపొందించడానికి దోహదం చేస్తుందన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించిన సదస్సులో 5 దేశాలకు చెందిన 42 విద్యాసంస్థల నుంచి 300 మంది పాల్గొని 115 పరిశోధన పత్రాలను హైబ్రిడ్ మోడ్‌లో సమర్పించారన్నారు. అనంతరం సదస్సుకు హాజరైన అతిథులను సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ దీపక్, డాక్టర్ డి.సారధిబాబు, యడ్ల రాజు, కళాశాల డైరెక్టర్ దశిక సూర్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి, వీవీవీఎస్ శర్మ, కె.విజయ్, ఎస్‌కే అలీష తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వాహనాలకు లైఫ్ ట్యాక్స్ మినహాయింపు

భీమవరం(ప్రకాశం చౌక్): విద్యుత్ వాహనాలకు జీవిత పన్ను మినహాయింపు మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం అమలల్లోకి తీసుకువచ్చిందని జిల్లా రవాణా శాఖ అధికారి టి.ఉమామహేశ్వరరావు ప్రకటనలో తెలిపారు. మారుతున్న పరిస్థితుల్లో, వాయు కాలుష్య నియంత్రణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలని దృక్పథంతో, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విద్యుత్ వాహనాల ద్వారా కాలుష్యం తగ్గించడంపై దృష్టి పెట్టి విద్యుత్ బైకులు, కార్లకు జీవిత పన్ను మినహాయింపు అమలు చేస్తుందని పేర్కొన్నారు. జీవిత పన్ను మినహాయింపు గతేడాది జూన్‌వ 7 తేదీ వరకు అమల్లో ఉందని మళ్లీ విద్యుత్ వాహనముల ప్రోత్సహించడం కోసం ఈ నెల 1 నుంచి జూలై 7 వరకు మినహాయింపు ఉంటుందని తెలిపారు.

నిరుపేద ముద్దాయిలకు న్యాయ సహాయం



భీమవరం సబ్ జైలులో ముద్దాయిలతో మాట్లాడుతున్న రత్నప్రసాద్

భీమవరం: ఉచిత న్యాయ సహాయం ద్వారా నిరుపేద ముద్దాయిలకు జైలు నుంచి విముక్తి కల్పించే యోచనలో ఉన్నత న్యాయస్థానాలు, ప్రభుత్వాలు ఉన్నాయని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కార్యదర్శి కె.రత్నప్రసాద్ తెలిపారు. శనివారం భీమవరం సబ్‌బ్ జైలును తనిఖీ చేసిన సందర్భంగా ఆయన ఖైదీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్థిక స్తోమత లేక జైల్ ముద్దాయిలుగా కొనసాగుతున్న నేరం చేసే నాటికి 18 ఏళ్లలోపు వయస్సున్న జైలు ముద్దాయిల వివరాలు తీసుకున్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు ఎ.పవన్‌కుమార్, జి.సురేష్‌బాబు, డి.ధనరాజు, జైలు సూపరింటెండెంట్ డి.వెంకటగిరి, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.